TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 124 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఏప్రిల్ 4, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# అవును నేను పశుపతినే



## రాష్ట్రాన్ని కాపాడే శివుడి అవతారమెత్తా

### కొత్తకోటలో ప్రజాగళం సభలో చంద్రబాబు ఎదురుదాడి

**కోనసీమ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి.. పూర్వవైభవం రావాలన్నదే మా లక్ష్యం అని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే తెదేపా-జనసేన-భాజపా కలిసి కూటమిగా ప్రజల ముందుకొచ్చాయని చంద్రబాబు నాయుడు అన్నారు. కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్న ఆయన.. కొత్తపేటలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల జగన్ మాట్లాడుతూ.. నన్ను పశుపతి అని విమర్శించారు. దానికి అర్థం ప్రపంచాన్ని కాపాడే శివుడు. అందుకే నేను శివుడి అవతారమెత్తాను. విషాన్ని గొంతులో పెట్టుకొని శివుడు ప్రపంచాన్ని కాపాడితే.. నన్ను, నా కుటుంబాన్ని, పవన్ కల్యాణ్‌ను ఎంత ఇబ్బంది పెట్టినా, వేధించినా రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి భరించాం అన్నారు. ప్రశాంతతకు మారుపేరు కోనసీమ.. ఎప్పుడైనా ఇక్కడ హింస జరిగిందా? కానీ, ఇప్పుడు రాష్ట్రమంతా ఎక్కడా చూసినా కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులే జరుగుతున్నాయి. మద్యం నిషేధించిన తర్వాతే ఓట్లు అడుగుతానని జగన్ అన్నారు. ఆ పని చేశారా? మద్య నిషేధం చేయకపోతే వైకాపాకు ఓట్లు అడిగే హక్కు లేదు. బాబాయ్‌ను గొడ్డలితో చంపి సానుభూతితో గెలిచిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తికి రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉందా? వాలంటీరు వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వారు రాజకీయం చేయడానికి నేను వ్యతిరేకం. వాలంటీర్లంతా తటస్థంగా ఉండాలి. వారికి న్యాయం చేస్తాం. ప్రతిపక్షాలపై బురద జల్లేందుకు పింఛన్లు ఇవ్వకుండా చేశారు. అధికారులు ఒక్క నెల కూడా ఇంటి వద్ద పింఛన్లు ఇవ్వలేరా? పింఛను డబ్బులు వచ్చే వరకు వృద్ధులు, దివ్యాంగులకు పార్టీ శ్రేణులు అండగా ఉండాలి. వైకాపా హయాంలో వ్యవసాయం, నీటిపారుదల, ఆక్వా రంగాలు కుప్పకూలాయి. వాటిని కాపాడే బాధ్యత తీసుకుంటాం. అధికారంలోకి వచ్చాక ఎస్సీల కోసం సబ్‌ప÷-లాన్ అమలు చేసి వృద్ధిలోకి తీసుకొస్తాం. మాదిగ వర్గానికి ఒక ఎమ్మెల్సీ ఇచ్చి సామాజిక న్యాయం చేస్తాంఅని చంద్రబాబు అన్నారు.

## మోసకారి చంద్రబాబుకు.. ప్రజలకు మధ్య యుద్ధం



- బాబు పేరు చెబితే ఒక్క మంచిపనైనా గుర్తుకు వస్తుందా
- నేను ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నా
- పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసిన జగన్
- కుప్పం అభ్యర్థిని గెలిపిస్తే కేబినేట్‌లో చోటిస్తానని హామీ
- చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో మేమంతా సిద్ధం సభలో జగన్

7

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## వయనాడ్‌లో రాహుల్ నామినేషన్

- తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్
- ప్రజాస్వామ్య పరిరిణలో కలసి రావాలని రాహుల్ పిలుపు
- వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ

7



## అమెరికాలో రోడ్డు ప్రమాదం

- ఎపికి చెందిన తల్లీకూతుళ్ల మృతి

అమరావతి,ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఏపీవాసులు మృతిచెందారు. ఓరెగాన్ రాష్ట్రంలో ఆగివున్న మరో వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏపీకి చెందిన ఆరేళ్ల పాపతోసహా ఆమె తల్లి అక్కడికక్కడే మృతిచెందారు..మరో ఇద్దరు తీవ్రంగా గాయాపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతులు కక్కెర గీతాంజలి, ఆమె ఆరేళ్ల చిన్నారిగా గుర్తించారు. గాయపడిన ఇద్దరు నరేష్ నాయుడు, అతని కుమారుడుగా గుర్తించారు. ఈ ప్రమాదం మార్చి 30 న జరిగినట్లు తెలుస్తోంది. గీతాంజలి, నరేష్ నాయుడు ఇద్దరు ఆంధ్రప్రదేశ్ లోని కొనకంచి గ్రామానికి చెందినవారు. ఇద్దరు సాప్ట్ వేర్లుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు. ప్రమాదంలో గీతాంజలి, ఆమె కుమార్తె ప్రాణాలు కోల్పోయారు. నరేష్ నాయుడు, కుమారుడు చికిత్స పొందుతున్నట్లు అమెరికన్ పోలీసులు తెలిపారు. సౌత్ మెరిడియన్ రోడ్డులో ఆగివున్న మరో వాహనాన్ని చూడకుండా డ్రైవ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ఓరెగాన్ పోలీసులు వెల్లడించారు. కుటుంబం మొత్తం కారులో టెంపుల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


# అవినీతిపై చర్యలకు ఉపక్రమించాలి

విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్ట్‌ల కుంభకోణాలు,అ వినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని సిఎం రేవంత్ కూడా పత్రికా ముఖంగా ప్రకటిస్తున్నారు. అయినా సిగ్గూఎగ్గూ లేకుండా ఎదురుదాడే మంత్రం అన్నట్లుగా బిఆర్ఎస్ నేతల వ్యవహారం ఉంది. నిజానికి ఇంతటి విధ్వంసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా జరగలేదు. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ సిఎం పదవి కత్తిమీద సాము లాంటిదే. ఈ క్రమంలో అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజా మద్దతు రేవంత్‌కు దక్కుతుంది. ఇప్పటికీ విపక్ష బిఆర్ఎస్ చేస్తున్న గోలను ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ..కెసిఆర్ అవినీతి పాలనను ఎండగడుతూనే ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి చేయాలి. అలాగే రేవంత్ కూడా త్రివిక్రముడిగా ముందుకు సాగాలి. ఇటు అంతర్గత శతృవులను, అటు బాహ్య శతృవులను ఎదుర్కోవాలి. ప్రధానంగా బిఆర్ఎస్, బిజెపిలను కూడా ఎదుర్కొనేలా శక్తి సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్ఇనకలు ఇందుకు అతిపెద్ద పరీక్ష పెట్టబోతు న్నాయి. ఎందుకంటే బిఆర్ఎస్, బిజెపి లోపాయకారి ఒప్పందం చేసుకున్నాయని స్వయంగా సిఎం ఆరోపిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణం గా ముందుకు సాగాల్సి ఉంటుంది. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చు కోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఢీకొనే ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రధానంగా కెసిఆర్‌ను ధైర్యంగా విమర్శిస్తూ.. అవినీతి కేసులను బట్టబయలు చేస్తూ ముందుకు సాగడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు ఈ విషయం గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం రానీయరు. అయినా కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను ఢీకొని గట్టిగా ఎదురొడ్డి నిలిచేలా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో సత్తా చాటితే రేవంత్ మరింత బలోపేతం అవుతారు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. సహజంగానే బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా ఉంటంది. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. కేసీఆర్‌కు హైకమాండ్ అంటూ ఎవరూ లేరు. ఆయనే హైకమాండ్. అందుకే తన మాటే శాసనం అన్న రీతిలో సాగారు. అనేక అవకతవకలను వెలికితీస్తున్న క్రమంలో ఇక్కడే సిఎంగా రేవంత్ కొంత కఠినంగానే ఉండాలి. ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే వేగంగా దూసుకు పోవాలి. ప్రజల్లో పాలనపట్ల నమ్మకం కలిగించాలి. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. ఈ క్రమంలో బిఆర్ఎస్ అవినీతిని ఎండగడుతూనే ప్రజల సంక్షేమం కోరి ముందుకు సాగాలి. పనుల్లో వేగం పెంచాలి. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేయాలి. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేయాలి. ఎన్నికలయ్యాక వేగంగా ప్రజల్లో సమస్యలపై పరిష్కారానికి చర్యలకు పూనుకోవాలి. వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. కెసిఆర్ అండ్ కో చేస్తున్న ఆరోపణలను గట్టిగా తిప్పి కొడుతూనే..వారి అవినీతిపై వేగంగా చర్యలకు ఉపక్రమించాలి. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేస్తే ప్రజలు కూడా నమ్మరు. చేసిన ఆరోపనలను నిరూపించగలగాలి. అప్పుడే ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడుతుంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

- **రాధాకిషన్ రావుకు ఏడు రోజుల పోలీస్ కస్టడీ**

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గురువారం 4వ తేదీ నుంచి ఈనెల 10వ తేదీ వరకు పంజాగుట్ట పోలీసులు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏడు రోజుల పోలీసు కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన్ను ఏ4గా చేర్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ నుంచి రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు రాధాకిషన్‌రావు విచారణలో వెల్లడించారు. దుబ్బాక ఉప ఎన్నిక సందర్భంగా రఘునందన్‌రావు, ఆయన బంధువుల నుంచి రూ.కోటి సీజ్ చేశామని అంగీకరించారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చెందిన రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. 2016లో ఓ వర్గానికి చెందిన అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారని రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు.

# వయనాడ్‌లో త్రిముఖ పోటీ

- **రాహుల్‌కు గట్టి పోటీనిస్తున్న సిపిఐ, బిజెపి**
- **సిపి నుంచి అన్నీ రాజా..బిజెపి నుంచి సురేంద్రన్ పోటీ**

**తిరువనంతపురం, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

కేరళలోని వయనాడ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. ఇక్కడ రాహుల్ వరుసగా రెండోసారి పోటీ చేస్తుండగా, ఆయనపై కేరళ బిజెపి అధ్యక్షుడు కె. సురేంద్రన్ పోటీకి దిగారు. మరోవైపు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా భార్య అన్నీరాజా కూడా పోటీలో ఉన్నారు. దీంతో ముక్కోణపు పోటీ అనివార్యమయ్యింది. దేశమంతా కమ్యూనిస్టులు ఇండియా కూటమిలో ఉన్నా..ఇక్కడ మాత్రం కాంగ్రెస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో అమేథీకి బీటలువారిన తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్మించుకుంటున్న కొత్త కోట వాయనాడ్. గత సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో ఆయన కేంద్రమంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే వయనాడ్‌లో మాత్రం 4.31 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఈ నియోజకవర్గం నుంచే ఈసారి మళ్లీ పోటీ చేస్తున్నారు. రెండవ విడతలో భాగంగా ఏప్రిల్ 26న పోలింగ్ జరగనున్న ఈ స్థానం కోసం బుధవారం 3వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. దశాబ్దాలుగా పార్టీకి కంచుకోటగా నిలిచిన అమేథీని వదులుకుని మరీ ఈ ఒక్క చోట నుంచే పోటీ చేస్తుండడంతో రాజకీయ ప్రత్యర్థులు సైతం ఈ సీటుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాయనాడ్‌ను కూడా మరో అమేథీలా మార్చి రాహుల్ గాంధీ విజయావకాశాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. పైగా దేశమంతటా మిత్రపక్షంగా ఉన్న కమ్యూనిస్టులు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బద్ధ విరోధులుగా ఉన్నారు. ఇప్పుడు కొత్తగా భారతీయ జనతా పార్టీ సైతం గట్టి పోటీ ఇచ్చేందుకు పావులు కదుపుతోంది. దీంతో ఈసారి గెలుపు సునాయాసం కాదని, గెలవాలంటే కష్టపడాల్సిందేనని వాయనాడ్ సంకేతాలు పంపుతోంది. అమేథీలో పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయని ముందే గ్రహించారో.. లేక తన పోటీ కారణంగా కేరళలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలు మరింత పెంచవచ్చని భావించారో తెలియదు కానీ రాహుల్ గాంధీ

2019లో వాయనాడ్ నుంచి బరిలోకి దిగారు. కేరళలో ఎన్నో సీట్లు ఉండగా ఈ స్థానాన్నే ఎంచుకోడానికి కారణాల్లో కాంగ్రెస్ గెలుపొందుతూ రావడం ఒకటి. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వాయనాడ్ కొత్తగా ఏర్పడింది. అప్పటి నుంచి జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. 2009లో ఎంఐ శ్రీనివాస్ తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత ఎం. రహమతుల్లాపై భారీ మెజారిటీతో గెలుపొందారు. అప్పుడు ఇద్దరి మధ్య వ్యత్యాసం 1.53 లక్షలు.. 2014కు వచ్చేసరికి అది కేవలం 20 వేల మెజారిటీకి పడిపోయింది. అప్పుడు కూడా సమీప ప్రత్యర్థి సీపీఐ అయినప్పటికీ.. అభ్యర్థిగా సత్యన్ మోకేరి ఉన్నారు. 2019లో రాహుల్ గాంధీ పోటీ చేయడంతో కాంగ్రెస్ మళ్లీ ఒక్కసారిగా పుంజుకుంది. రాహుల్ గాంధీ 64.94శాతం ఓట్లు సాధించగా తన సమీప ప్రత్యర్థి సీపీఐ నేత పీపీ సునీర్ కేవలం 25.24శాతం ఓట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. అంటే దాదాపు 40శాతం ఓట్ల వ్యత్యాసంతో రాహుల్ గాంధీ గెలుపొందారు.

ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రతి ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నది కమ్యూనిస్టులే. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ పేరుతో కమ్యూనిస్టుల సారథ్యంలోని కూటమి తరఫున సీపీఐ పోటీ పడుతూ వచ్చింది. ప్రతిసారీ అభ్యర్థిని మార్చుతూ వచ్చిన సీపీఐ ఈసారి ఏకంగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి 'అన్నీరాజా'ను బరిలోకి దించింది. దేశమంతటా విపక్ష కూటమిలో భాగంగా పొత్తులున్నా.. కేరళలో మాత్రం కాంగ్రెస్, కమ్యూనిస్టులు తలపడుతున్నారు. రాష్ట్రస్థాయిలో ఈ రెండు పార్టీల మధ్య వైరం కూడా ఉంది. పైగా జాతీయ ప్రధాన కార్యదర్శి సతీమణి కాబట్టి సీపీఐ కార్యకర్తలు కూడా మరింత కష్టపడి పనిచేస్తున్నారు. కాంగ్రెస్ వరుసగా గెలుపొందుతూ రావడం, కాంగ్రెస్ అగ్రనేతగా ఉన్న రాహుల్ గాంధీయే సిట్టింగ్ ఎంపీగా ఉండడం ఆ పార్టీకి అనుకూలాంశాలు అయినప్పటికీ.. సీపీఐ ఎత్తుగడ కచ్చితంగా రాహుల్ గాంధీకి ప్రతికూలంగానే మారుతుంది. రాహుల్‌ను అన్నీరాజా ఓడించగలరా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేకపోయినా.. గట్టి పోటీని ఎదుర్కోక తప్పదన్న సంకేతాలు ఉన్నాయి.

గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 303 సీట్లు సాధించినప్పటికీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయిన రాష్ట్రాల్లో కేరళ ఒకటి. ఈసారి ఎలాగైనా ఖాతా తెరవాల్సిందేనన్న పట్టుదలతో ఆ పార్టీ నాయకత్వం, శ్రేణులు కేరళ అంతటా పనిచేస్తున్నాయి. ఆ క్రమంలో వాయనాడ్ స్థానాన్ని సైతం భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకం గా తీసుకుంది. గాంధీ కుటుంబాన్ని ఓడించడం అసాధ్యం అనుకున్న అమేథీలోనే రాహుల్ గాంధీని ఓడించిన ఘనతను సొంతం చేసుకున్న ఆ పార్టీ.. రాహుల్‌ను ఢీకొట్టేందుకు తమ కేరళ అధ్యక్షుడు కే. సురేంద్రన్‌ను ప్రయోగిస్తోంది. వాయనాడ్ నుంచి సురేంద్రన్‌ను బరిలోకి దించింది. ఈసారి బీజేపీ రాష్ట్రాధ్యక్షుడే బరిలో ఉన్నందున పార్టీ నేతలు కూడా మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వీటన్నింటికీ తోడు కాషాయదళ అగ్రనాయకత్వం రాహుల్‌పై స్మృతి అస్త్రాన్ని కూడా ప్రయోగిస్తున్నారు. అమేథీలో రాహుల్‌ను మట్టికరిపించిన ఘనత సొంతం చేసుకున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని వాయనాడ్‌లో ప్రచారాస్త్రంగా సంధిస్తున్నారు. ఈసారి కూడా తనకే గెలుపు అన్న నమ్మకాన్ని రాహుల్ గాంధీకే కల్పించగలిగారు. అందుకే ఆయన అమేథీ నుంచి తప్పుకుని కేవలం వాయనాడ్‌కు పరిమితమయ్యారు. అమేథీ అనుభవాలతో వాయనాడ్‌లో ప్రజలకు దగ్గరయ్యేందుకు అటు రాష్ట్ర శాఖతో పాటు జాతీయ నాయకత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగానే రాహుల్ గాంధీపై పదునైన విమర్శలతో స్మృతి ఇరానీని రంగంలోకి దింపింది. అలాగే బిజెపి శ్రేణులు ఇక్కడే ఎక్కువగా దృష్టి సారించారు. దీంతో వయనాడ్ ప్రత్యేకతను సంతరించుకుంది.

# 9నుంచి ఇంద్రకీలాద్రిపై ఉగాది ఉత్సవాలు

- **9 నుంచి 18 వరకు ప్రత్యేక పుష్పార్చనలు**
- **బ్రోచర్ విడుదల చేసిన ఇవో**

**విజయవాడ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ దేవాలయంలో ఈనెల 9 నుంచి క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాలు ప్రారంభంకానున్నట్లు దుర్గగుడి ఈవో రామారావు వెల్లడించారు. బుధవారం చైత్ర మాస బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఈవో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 9వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు ప్రత్యేక పుష్పార్చన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉగాది రోజున మధ్యాహ్నం 3 గంటలకు పంచగ శ్రవణం జరుగుతుందన్నారు. తంగిరాల ప్రభాకర్ సిద్ధాంతి పంచగా శ్రవణాన్ని పఠిస్తారని అన్నారు. సాయంత్రం 6 గంటలకు వెండి రథం నగర ఉత్సవానికి వెళ్తుందన్నారు. ఉగాది రోజు ఆర్జిత సేవలు కొన్ని నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ఉగాది రోజున ఉదయం 8 గంటల నుంచి దుర్గమ్మ దర్శనాలు ప్రారంభం అవుతాయన్నారు. ఏప్రిల్ 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వసంత నవరాత్రి ఉత్సవాలలో దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పుష్పార్చన సేవలు ఉంటాయన్నారు. వసంత నవరాత్రి ఉత్సవాలలో దుర్గా మల్లేశ్వర స్వామివార్లకు పుష్పాలు సమర్పించాలనుకునే వారు ఒక రోజు ముందుగా తెలియజేయాలని ఈవో విజ్ఞప్తి చేశారు. 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వార్ల చైత్రమాస బ్రహ్మోత్సవ కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామన్నారు. 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు వాహన సేవలు ఉంటాయన్నార. ఈ నెల 22 న రాత్రి 10.30 నిముషాలకు శ్రీ దుర్గా మల్లేశ్వర దివ్య కల్యాణమహోత్సవం జరుగుతుందన్నారు. 24న ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి.. సాయంత్రం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వార్లకు పవిత్ర క్రుష్ణానదిలో తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దుర్గగుడి ఈవో రామారావు పేర్కొన్నారు. 9 న అమ్మవారికి మ్లలెపూలు, మరువముతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు 10 న కనకాంబరాలు, గులాబీలతో పూజలు, 11 న చామంతి, ఇతర పుష్పములు, 12 న మందార పుష్పములు, ఎర్ర కలువలు,13 న తెల్లజిల్లేడు, మారేడు, తులసి, మరువము, ధవళము,14 న కాగడా మల్లెలు, జూజులు, మరువము, 15 న ఎర్ర తామర పుష్పములు, ఎర్ర గన్నేరు, సన్న జాజులు, 16 న చామంతి, సంపంగి పుష్పములు, 17 న కనకాంబరాలు, గులాబీ,18 న కనకాంబరాలు, వివిధ రకాల పుష్పములతో ప్రత్యేక పుష్పార్చనలు చేపడతామని అన్నారు.

## ఎన్నికల్లో పంచేందుకు చీరల నిల్వలు

**విజయవాడ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

కృష్ణాజిల్లా పామర్రు మండలం పెరిశేపల్లిలోని చెరుకూరి వెంకన్న చౌదరి ఇంట్లో చీరల డంప్‌ను పోలీసులు వెలికితీశారు. ఎన్నికల్లో పంచేందు సిద్ధంగా ఉంచిన చీరలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ..ఎన్నికల్లో పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన పార్టీకి చెందిన చీరలు పట్టుకున్నాం. పోలీసులు వచ్చిన చాలా సమయం తర్వాత యజమాని వచ్చి ఇంటి తాళాల తీశాడు. దీనిపై స్థానికులు సమాచారం ఇవ్వడంతో తనిఖీలు చేశాం. రాత్రి 11.30 గంటలకు సంఘటన స్థలానికి చేరుకున్నాం. సుమారు రూ.10లక్షల విలువ చేసే చీరలుగా ఉన్నట్లు గుర్తించాం. మొత్తం 46 బండిల్స్ చీరలను పోలీసులు సీజ్ చేశారు. విజయవాడకు బుకింగ్ ద్వారా వచ్చినట్లు పోలీసు విచారణలో తేలింది.

# పర్యావరణ విధ్వంసంతో ఉష్ణోగ్రతల్లో మార్పు

- **ఎప్పుడూ లేనంతగా రికార్డుస్థాయి ఎండలు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది. రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

గురువారం । ఏప్రిల్ । 4 । 2024



# ముచ్చటగా మూడోసారి గెలిస్తాం







- జిల్లాలో టిడిపికి ఒక్కస్థానం దక్కదు
- అభివృద్ధికి అడుగడుగునా టిడిపి అడ్డు
- పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- వైయస్ఆర్ సిపి ఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి బూసినేని వీరుపాక్షి
- దేవనకొండ మండలకేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

**దేవనకొండ, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు పార్లమెంటు స్థానాన్ని ముచ్చటగా మూడోసారి కైవసం చేసుకుంటామని వైయస్ఆర్ సిపి ఎంపీ అభ్యర్థి బి.వై. రామయ్య అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం దేవరకొండ మండలకేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షితో కలిసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని నెల్లిబండ, ఓబుళాపురం, గద్దేరళ్ళ గ్రామాల్లో పర్యటించారు.

ఈ సందర్భంగా బి.వై. రామయ్య మాట్లాడుతూ... ఉమ్మడి కర్నూలు జిల్లాలో టిడిపికి ఒక్కసీటు దక్కే అవకాశం కూడా లేదన్నారు. కర్నూలును న్యాయరాజధాని చేద్దామని ముఖ్యమంత్రి వైయస్ జగన్ భావిస్తే, టిడిపి న్యాయపరమైన ఇబ్బందులు పెట్టి అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి ఈ ఎన్నికల్లో టిడిపి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అత్యంత వెనుకబడిన కర్నూలు పార్లమెంటులోని పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు గత పాలకులు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తాను ఎంపీ అయినా తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాంతంలో కరువు నివారణకు నీటి ప్రాజెక్టుల పూర్తి, వలసల నివారణ, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.

**అభివృద్ధి చూసి అవకాశం..**

కేవలం మూడేళ్ళలో కర్నూలును అన్ని విధాలా తీర్చిదిద్దామని, అనేక అంశాల్లో కర్నూలు ముందంజలో నిలబెట్టామని బి.వై. రామయ్య పేర్కొన్నారు. ఎన్నడూ లేని విధంగా జాతీయ స్థాయి ర్యాంకులు కర్నూలుకే దక్కాయని, ఈ చొరవను చూసే ముఖ్యమంత్రి పశ్చిమ ప్రాంత అభివృద్ధికై తనకు ఎంపీ అవకాశాన్ని ఇచ్చారన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి మాట్లాడుతూ... 14 ఏళ్ళు అధికారంలో ఉన్న టిడిపి చెప్పుకోదగ్గ మంచిపని ఒక్కటి లేదని, ఆలూరు పట్ల ఎంతో వివక్షత చూపారన్నారు. ఈ ఎన్నికల్లో తాము గెలిచాక అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు మరియు వైసీపీ కార్యకర్తలు అన్ని గ్రామాల నుండి వైయస్సార్సీపి నాయకులు వైసిపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## వైసీపీ నుంచి టీడీపీలోకి పలు కుటుంబాల చేరిక



**పాణ్యం, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):**

నియోజకవర్గం తమ్మరాజు పల్లె గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కాకర్ల మధు, వెంకటసుబ్బయ్య తో పాటు 60 కుటుంబాలు బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి కండువా వేసి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఈడిగ రాజేంద్ర, ఎనిగల హరీష్, మాదిగ నారాయణ, గొల్ల గురవయ్య, పోలిమేని ఆంజనేయులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి పార్టీ పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్ దారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి: సిపిఐ



**నందికొట్కూరు, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ పై ఎ లాంటి సమాచారం లేకపోవడం వల్ల ఆందోళనకు గురవుతున్నారని పెన్షన్ పంపిణీ పై లబ్ధిదారులకు సమాచారం ఇవ్వాలని నందికొట్కూరు సిపిఐ జిల్లా నాయకుడు రఘురాం మూర్తి బుధవారం డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల వడ దెబ్బలకు గురి కాకుండా సామాజిక పింఛన్ దారులకు సచివాలయాల దగ్గర మౌలిక వసతులైన త్రాగునీరు, టెంట్ హౌస్, కుర్చీలు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని అలాగే వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరే పింఛన్ పంపిణీ చేయాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకులు మహానంది, వినోద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనికి కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్

**బూర్గంపాడు, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**



ఎన్ వి ఆర్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్స్ ఇంచార్జ్ ఆలస్యం విరన్. బూర్గంపాడు మండల పరిధిలో వేపలగడ్డ గ్రామ శివారులో గల రైతు చేనులో రోడ్డు నిర్మిస్తున్న ఉపాధి కార్మికులకు ప్రభుత్వ నిర్మించిన 300 రూపాయలు రోజు కూలి దగకుండా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు భుదవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని జరిగే ప్రదేశంలో అధికారులు ఎటువంటి వసతులు సౌకర్యాలు కల్పించలేదని, కనీసం మంచినీరు, నీడ టెంట్లు లేవనీ, మంచినీటి బిల్లు గడ్డ పలుగు, తట్టలు బిల్లులు లేవని, ఆటో చార్జికి ఐదు కిలోమీటర్ల దూరంకు 50 రూపాయలు తీసుకుంటున్నారని, కొలతల పేరుతో ఉపాధి కార్మికులకు 150 నుండి 160 మాత్రమే కూలీ పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండలో కూలీలు చేసిన పనికి కొలతలు పెట్టి ప్రభుత్వం అధికారులు ఉపాధి కార్మికులను మోసం చేస్తున్నారని అన్నారు. మంచినీరు టెంట్లు ,గడ్డ పలుకు, తట్టలకు 2015లో ఇచ్చినట్లు గా పేస్లిప్పులు ఇవ్వాలని, బిల్లులు వెంటనే చెల్లించాలని, 200 రోజులు పని కల్పించాలి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకి 600 రూపాయలు కూలీ ఇవ్వాలని, మూడు ఫోటోల విధానం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులు కుంజ రాంబాబు, పాయం శంకర్, తాటి శంకర్, వర్ష పెద్ద నాగమ్మ, కుంజ జీవన్, వర్ష పటేల్ కుంజ రవి, వర్క నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే మాధవ రెడ్డి



**నర్సంపేట, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):**

నేడు నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించే జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అంతే కాకుండా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ నీ నర్సంపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఇచ్చి ఎంపీగా గెలిపించే బాధ్యత మనదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విలువలుకోల్పోయిమాట్లాడకూడదు పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉంది : కేశన్న గౌడ్



**డోన్, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలో తెలుగుదేశం కార్యాలయం విలేకరుల సమావేశం లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్ మాట్లాడుతూ నైతిక విలువలు కోల్పోయి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. కొందరు వ్యక్తులు దీని వల్ల తెలుగుదేశం పార్టీకి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉంది ఇది సబబు కాదు జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉంది తెలుసుకోవాలి. కే ఈ,కోట్ల రాజకీయ ప్రత్యర్థులే కానీ ప్రజా క్షేమం కోసం ఒకటైన విషయాన్నీ అర్థం చేసుకోవాలి వీరి ఇరువురి కలయికను జీర్ణించుకోలేక కొన్ని దుష్ట శక్తులు పనిచేస్తున్నాయి. ఎవరైనా కానీ చిచ్చు పెట్టె వారిని పట్టించుకోకండి,డోన్ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి శ్రీ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ని గెలిపించుకోవటమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేద్దాం.డోన్ నియోజకవర్గ ముఖ్య నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనరు మరియు రాష్ట్ర కార్యదర్శినాగేశ్వరావుయాదవ్ ,రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ,టీడీపీ స్టేట్ సెక్రటరీ ఫణి రాజు,మాజీ మునిసిపల్ చైర్మన్ కేశన్న గౌడ్,మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు,సైలేంద్రా శ్రీను ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఒక వర్గాన్ని కించ పరిచే విధంగా మాట్లాడిన నాయకుల మాటలను త్రిప్పి కొడుతూ సమాధానం ఇవ్వటం కోసం ప్రెస్ మీట్ ఏర్పాటు చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ ఈ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో కొందరు పనిగట్టుకుని కార్యకర్తల మనోభావాలను దెబ్బ తినే విధంగా ఉద్వేగానికి గురిచేస్తున్నారు. దయచేసి చేతనైతే అభ్యర్థి గెలుపుకోసం ఒక పది ఓట్లు కష్టపడే విధానంగా కృషి చేయండి అంతే కానీ నోటికొచ్చిన మాటలు మాట్లాడి మీ విలువలను పోగొట్టుకోవద్దని మనమంతా ఒకటే అందరం సమిష్టి గా తక్కువ టైములో ఎక్కువ కష్ట పడి టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుందాం అని హితవు పలికారు.

## నిజం గెలవాలి కార్యక్రమం విజయవంతం చేద్దాం : కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**డోన్, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**



డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలంలోని హెచ్.కొట్టాల, గోరుమానుకొండ గ్రామాల్లో 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు కుటుంబాలను పరామర్శించడానికి మన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నేడు బేతంచెర్ల మండలంలో పర్యటించనున్నారు. ఆమె పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నారా భువనేశ్వరి సాయంత్రం 3.40 గంటలకు బేతంచెర్ల మండలం హెచ్. కొట్టాల గ్రామంలో దివంగత పువ్వాడ నాగేశ్వర రావు, 4.25 గంటలకు గోరుమానుకొండ లో దివంగత తుపాకుల వెంకటేశ్వర్లు కుటుంబాలను పరామర్శించడానికి ఆయా గ్రామాలకు వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బేతంచెర్ల మండ లంలోని అన్ని గ్రామాల కు చెందిన టిడిపి, అనుబంధ విభాగాలు, కార్మిక సంఘం, తెలుగు మహిళ, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ని గత ఏడాది సెప్టెంబరు లో ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు హఠాన్మరణం చెందారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు నారా భువనేశ్వరి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని మనమంతా కూడా భరోసా ఇచ్చేలా తరలి రావాలని ఆయన కోరారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నెక్కొండ, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**



మండలంలోని పనికర యూపీఎస్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. బుధవారం పాఠశాల హెచ్ఎం బి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు, పాఠశాలలో విద్యార్థులు ఆర్ రాము, బి మేఘన, బి స్వాతి, అయేషా సిద్దిక, పావని ,బి ఋషి, సిహెచ్ హ్యాపీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా పనికర పెద్దలుపింగిలి మోహన్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బండారు యాకయ్య హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పింగిలి మోహన్ రెడ్డి బండారు యాకయాలను శాలువాతో సత్కరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. అనిత, డి సుకన్య, పి శ్రీధర్, కే వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కడప జిల్లాలో పర్యటించనున్న నారా భువనేశ్వరి






- పొద్దుటూరు పట్టణ పెద్ద శెట్టి పల్లిలో నిజం గెలవాలి కార్యక్రమం
- ఆర్థిక సాయం అందించి పరామర్శించేందుకు రాక
- టిడిపి మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి

**కడప/పొద్దుటూరు, ఏప్రిల్ 03 (పీపుల్ మోటివేషన్):-**

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం పెద్ద శెట్టిపల్లె గ్రామానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు విచ్చేస్తున్నట్టు టిడిపి మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వం అక్రమంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై కేసు బనాయించి జైలుకు పంపించారని చెప్పారు. ఈ విషయం తెలుసుకుని పొద్దుటూరు మండలం పెద్దశెట్టి పల్లె గ్రామానికి చెందిన ఒకటవ వార్డు మెంబర్ కూరపాటి రాధా గుండెపోటుతో మృతి చెందిందని ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వారి కుటుంబానికి ఇప్పటికే ఆర్థిక సాయం కూడా అందించారని చెప్పారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం నారా భువనేశ్వరి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, జనసేన కార్యకర్తలు, ప్రజలందరూ స్వచ్ఛందంగా విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చలివేంద్రాలను ఏర్పాటు చేయరా.....!

**నర్సంపేట, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

మండే ఎండలో వెళ్తున్న వారి దాహార్తిని తీరుస్తాయి చలివేంద్రాలు. కానీ ఈ ఏడాది ఏప్రిల్ మాసం లోనే ఎండలు ఎక్కువగా కొట్టడం వల్లన ప్రజలు ఉష్ణోగ్రతకు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

**చలి వేంద్రాల సప్పుడు లేదు........**

మండే ఎండలు జనాన్ని పరేషాన్ చేస్తున్నాయి. ఉదయాన్నే కుడా బయటికి రావాలి అంటే భయపడుతున్నారు. ఆఫీస్ కి వెళ్ళే వారు రోజూ వారి పనులు చేసుకునేవారు. కూలీలు, బస్సులు, ఆటో నడిపే వారు, లేబర్స్, ఇలా నిత్యం రోడ్డు పై రవాణా చేసేవారు ఈ యొక్క చలివేంద్రాల ద్వారా దాహాన్ని తీర్చుకుంటారు. కానీ అటు పాలకులు పట్టించుకునే పాపాన పోలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. నర్సంపేట పట్టణంలో పర చలివేంద్రాల ఏర్పాటుకు ఎందుకు ముందుకు రావడం లేదో అని పుర పై పుట్టెడు ఆశ తో ఎదురు చూస్తున్న దాహర్తులు. చుట్టు పక్కల మండలాల వారికి ప్రధానంగా అవసరాల నిమిత్తం నర్సంపేట కే వోస్తారు, ఇలా ప్రజల దాహం నే తీర్చలేనోల్లు ఇంకేం పట్టించుకుంటారు అని బహిర్గతంగా నే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

**స్వచ్ఛంద సంస్థల కొరకు ఎదురు చూపు......**

ప్రతీ ఏడాది ఏదో ఒక స్వచ్ఛంద సంస్థ వారు పట్టణాలలో, మండలాల్లో, గ్రామాలలో, దాహర్తుల యొక్క దాహాన్ని తీర్చడానికి చలి వేంద్రాలు, మజ్జిగ ప్యాకెట్లు, ప్రతీ రోజూ పంపిణి చేసేవారు. కానీ ఈ ఏడాది ఏ ఒక్క సంస్థ వారు కుడా చలి వేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన మారోసారి ప్రజలకు, నిత్యం రోడ్డు పై రవాణా చేసేవారు ఒక్క సారిగా పలు రకాల స్వచ్ఛంద సంస్థలను గుర్తు చేసుకున్నారు.

**చెన్నరావుపేట మండలం.......**

మండలంలో అవసరాల నిమిత్తం పోలీస్ స్టేషన్ కి, మరియు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలకి, ఎంపిడిఓ కార్యాలయం కి, అగ్రికర్చర్ ఆఫీస్ కి, నిత్యం ఏదో ఓక పని పై అన్నదాతలు, పోలీస్ స్టేషన్ కి పలు రకాల బాధితులు ఈల నిత్యం మండలం ప్రజమయం గా వుంటుంది అయినా గ్రామ పంచాయతీ సిబ్బంది అయినా పట్టించుకునే పాపాన పోలేదు అంటూ రవాణా శ్రేణులు గ్రామ పంచాయతీ సిబ్బంది పై విముఖత గా వున్నారు.

**నెక్కొండ మండలం.......**

నెక్కొండ మండలంలో కుడా అదే పరిస్థితి చలివేంద్రాల ఏర్పాటు ఆలోచన లేదు, నిత్యం రవాణా రద్దీ ప్రాంతం నెక్కొండ మండలం చుట్టు పక్కల మండలాల వారు, గ్రామాల వారు రైలు మార్గం ద్వారా ప్రయాణం చేస్తువుంటారు, మద్య తరగతి కుటుంబాలు. ఈల ఎండలో ప్రయాణం చేసే వారికీ దాహం నీ కుడా తీర్చలేనీ స్థితిలో గ్రామ పంచాయతీలు వున్నాయి,

**పేరుకే స్పెషల్ ఆఫీసర్ల పాలనా........**

గత ప్రభుత్వంలో గ్రామానికి ప్రధమ పౌరుడిగా వున్న స్థానిక సర్పంచులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్పెషల్ ఆఫీసర్ల పాలనా కొనసాగించింది, పేరుకే స్పెషల్ ఆఫీసర్ల లా నామకరణం కానీ పనులు అంతా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు వుంది అని పలువురు స్పెషల్ ఆఫీసర్ల పై గరం గరం గా వున్నారు. మండలాల్లో, గ్రామాల్లో స్పెషల్ అపిసర్లు ఇప్పటికైనా గ్రామాలలో, మండలాల్లో చలి వేంద్రాలు, ఏర్పాటుకు కృషీ చేయాలి అని పలు గ్రామస్థులు కోరుతున్నారు.

## నందికొట్కూరు నియోజకవర్గంలోని జనసేన పార్టీలో చేరికలు



**నందికొట్కూరు, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

నియోజకవర్గం లోని మిడుతూరు మండలంలో గల దేవనూరు గ్రామం కు చెందినటువంటి గ్రామస్తులు యువకులు మా మొదటి ఓటు జనసేన పార్టీకే అని నందికొట్కూరు పట్టణంలో గల జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి నియోజకవర్గ జనసేన తెలుగుదేశం పార్టీ సమన్వయ సభ్యులు నల్లమల రవికుమార్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకొని పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లమల రవికుమార్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం గడిచిన కాలంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మళ్లీ గెలవడానికి జిత్తుల మారి నక్కలా ప్రవర్తిస్తుందన్నారు. పెన్షన్లు ఇవ్వలేక పొత్తులో భాగమైనటువంటి పార్టీలపై అబాండాలు మోపుతుందన్నారు. జనసేన పార్టీని ఎంత తొక్కలనుకుంటే అంత బలంగా తయారవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు ప్రభాకర్ మాట్లాడుతూ... దేవనూరు గ్రామస్తులకు గుడిపాడు గ్రామస్తులకు జనసేన పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవనూరు గ్రామానికి చెందినటువంటి శరత్, మనీ, వెంకటేష్, మహేష్, పవన్, అరవింద్, మౌలాలి, వంశీ తదితరులు పార్టీ కండువా కప్పుకొని జై జనసేన అని నినాదాలు చేశారు.




## కోడుమూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జండాను ఎగురవేస్తాం : మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు...!! కంచుకోటపై కాంగ్రెస్ జండా ఎగురవేద్దాం కె. బాబురావు





**కర్నూలు, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

రాబోయే రోజులు కాంగ్రెస్ పార్టీవేనని కోడుమూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటనని ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని సామాన్య ప్రజలను కూడా అక్కున చేర్చుకొని వారికి అండగా నిలిచే మనసున్న నాయకుడు మన కాంగ్రెస్ అభ్యర్థి మురళి కృష్ణని గెలిపించుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయమని అందుచేత ఎవరో ఆదేశిస్తే ఓటు వేయవదని పని చేసే పరిగెల మురళీకృష్ణ కి ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కె.బాబు రావు సూచించారు. బుధవారం కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ పట్టణం, బురందొడ్డి, క్రిష్ణదొడ్డి గ్రామాలకు చెందిన వైసీపీ పార్టీ, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు బంగి మద్దిలేటి, అలీ బాష, మద్దిలేటి, షేక్ష, గోవిందు, గోపాల, వెంకటేష్, చిన్న గోపాల, బురందొడ్డి గోవిందు, వెంకటేష్, రంగడు, వెంకటేష్ తదితరులను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.బాబురావు, జిల్లా ఇంచార్జ్ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీ కృష్ణ సమక్షంలో వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు కలిసి వారి మద్దతు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ గారికి విన్నపం



**నంద్యాల, ఏప్రిల్ 03 (పీపుల్స్ మోటివేషన్):-**

మున్సిపల్ అధికారులు వున్నారో లేదో అర్థం అవ్వడం లేదు. నంద్యాల పట్టణంలో మెయిన్ వీధులలో... ఎన్జీవోస్ కాలనీ, ఎస్బిఐ కాలనీ లలో రెండు మూడు రోజుల నుంచి కొళాయి లకు మంచి నీళ్లు రావడం లేదని చాలా సార్లు విన్నవించినా వారు తీరు మారడం లేదని కలెక్టర్ పెట్టిన హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ లిఫ్ట్ చేసి సమస్య తెలుసుకోలేని పరిస్థితుల్లో అదికారులు వున్నారు. కలెక్టర్ స్పందించి మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసవి కాలంలో తీవ్రమైన ఎండలు పెడుతున్న నేపథ్యంలో నీళ్లు రాకపోవడం వలన సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే నిర్లక్ష్యం వీడి సమస్యను పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (%ూణూఖ%) ఒక ప్రకటనలో కోరారు.

## వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

**అడవుల్లో మంటలు చెలరేగకుండా చర్యలు**

**ముందస్తు హెచ్చరిక చేసిన అధికారులు**

**ఆదిలాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటనలపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.

# వేసవిలో మళ్లీ మొదలైన ప్రైవేట్ టీచర్ల వెట్టి

**అడ్మిషన్లు తేవాలని యాజమాన్యాల ఒత్తిడి**

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్ల యూనియన్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ అన్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారని అన్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యిందన్నారు. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందు లకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యం చేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అన్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుంటున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

## మనం ఏ ఒక్కరినో ఎన్నుకోవడం లేదు

- **వ్యవస్థలో కొందరిని ఎన్నికుంటాం**
- **కూటమి నిర్ణయించే నేతనే ప్రధానిగా ఉంటారు**
- **మోడీకి ప్రత్యమ్నాయంపై శశిథరూర్ దాటవేత జవాబు**

**తిరువనంతపురం, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో లోక్‌సభ ఎన్నికల హాడావిడి మొదలైంది. ఏప్రిల్ 19న మొదటి దశ పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఈ క్రమంలోనే కేరళ నుంచి మూడుసార్లు ఎంపీగా గెలిచిన తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోమారు అదృష్టం పరీక్షించుకోబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ప్రచారంలో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయనకు విలేకరుల నుంచి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ఈ దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రత్యామ్నాయంగా భావిస్తున్న వ్యక్తి ఎవరో చెప్పాలంటూ జర్నలిస్టులు ఆయన్ను అడిగారు. దీనికి థరూర్ తనదైన శైలిలో బదులిచ్చారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఈ ప్రశ్న అసంబద్ధమైనది. అధ్యక్ష వ్యవస్థల్లో మాదిరిగా మనం ఒక వ్యక్తిని ఎన్నుకోవడం లేదు. మన దేశ బహుళత్వం, వైవిధ్యం, సమ్మిళిత వృద్ధిని సంరక్షించడం కోసం రూపొందించిన విధివిధానాలను పాటించే పార్టీ లేదా సంకీర్ణ కూటమిని ఎన్నుకుంటాం. ఇక్కడ ప్రధాని మోదీకి ప్రత్యామ్నాయం ఎవరంటే.. వ్యక్తిగత అహాన్ని పక్కనబెట్టి ప్రజల సమస్యలపై పోరాడే అనుభవజ్ఞులైన, సమర్థులైన నాయకుల బృందమే. అందులో నుంచి ఎవరిని ప్రధానిగా ఎన్నుకోవాలన్నది తర్వాతి విషయం. మన ప్రజాస్వామ్యాన్ని, భిన్నత్వాన్ని పరిరక్షించడమే ప్రథమ ప్రాధాన్యం అని శశిథరూర్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కేరళలోని తిరువనంతపురం నుంచి మూడుసార్లు ఎంపీగా గెలుపొందిన శశిథరూర్.. తాజా ఎన్నికల్లో మరోసారి అక్కడి నుంచే బరిలోకి దిగారు. ఆయనపై భాజపా నుంచి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పోటీ చేస్తున్నారు. వామపక్షాల నుంచి పన్నియన్ రవీంద్రన్ బరిలో ఉన్నారు. దీంతో ఈ త్రిముఖ పోరు ఆసక్తికరంగా మారింది. రెండో దశలో భాగంగా ఏప్రిల్ 26న ఈ లోక్‌సభ నియోజకవర్గానికి పోలింగ్ జరగనుంది. పార్లమెంటరీ వ్యవస్థలో ప్రధాని నరేంద్ర మోదీ స్థానంలో ఎవరు ఉండాలనే ప్రశ్న అసంబద్ధమైనదని అన్నారు. అధ్యక్ష వ్యవస్థలో మాదిరిగా మనం ఎన్నుకోవడం లేదన్నారు. మేము ఏ ఒక్కరినీ ఎన్నుకోవడం లేదని, పార్టీని లేదా పార్టీల కూటమిని ఎన్నుకుంటామని ఆయన చెప్పారు.

## ఎండవేడితో పవన్‌కు తీవ్ర జ్వరం

- **తెనాలి పర్యటన రద్దు..**
- **జ్వరం తగ్గాక షెడ్యూల్ విడుదల**

**గుంటూరు, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం తెనాలి పర్యటించాల్సిన పవన్ పర్యటన రద్దు అయింది.గత మూడు రోజులుగా పవన్ కల్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. అయినా కొన్ని కార్యక్రమాల్లో పాల్గొనాల్సి వచ్చింది. ఇవాళ జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో హైదరాబాద్ తిరిగి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బుధవారం తెనాలిలో జరగాల్సిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయ్యింది. సాయంత్రం తెనాలిలో ర్యాలీ, సభల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. మంగళవారం ఇరవై కిలోమీటర్లు ఎండలో పవన్ పాదయాత్ర చేశారు. ఎండ వేడిమికి అస్వస్థతకు గురయ్యారు. ఇంకా పూర్తిగా జ్వరం తగ్గక పోవడంతో తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. మళ్లీ తేదీ, సమయం ప్రకటిస్తామని జనసేన నేతలు తెలిపారు. ఏపీలో ఎండలు మండిపోతున్నాయి. అయినా లెక్క చేయకుండా పవన్ వారాహి విజయ భేరి యాత్ర నిర్వహిస్తున్నారు. ఆయన మండుటెండలో ఏకంగా 20 కిలో మీటర్ల పాటు పాదయాత్ర నిర్వహించారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. ఆయనకు విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పడంతో నేటి తెనాలి పర్యటనను పవన్ రద్దు చేసుకున్నారు. జ్వరం తగ్గిన వెంటనే తిరిగి పర్యటన కొనసాగించనున్నారు. నాలుగు రోజుల క్రితమే అంటే పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న సమయంలోనే పవన్ అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. అయినా లెక్కచేయక పర్యటనను కొనసాగించారు. ఇక ప్రస్తుతం ఆయన తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో వైద్యుల సూచన మేరకు తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

**ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి మంటలు**

**మేనేజర్ రవి సహా మరో ఆరుగురు మృత్యువాత**

**సహాయక చర్యలు ముమ్మరం...రంగంలోకి దిగిన ఫైరింజన్లు**

**సంగారెడ్డి, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం రియాక్టర్ పేలి మంటలు భారీగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్రమకు వ్యాపించాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న సిబ్బంది ఫైరిరజన్లతో అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కంపెనీలోపల ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి అక్కడ భయానక వాతావరణం కనిపిస్తోంది.

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు

- **తీర్పును నేడు ప్రకటించనున్న ధర్మాసనం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యాన్ని విచారించిన అనంతరం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటు వేయకముందే ఆప్ పార్టీని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాదించారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన కేసు అని కోర్టుకు తెలిపారు. అరెస్టు కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేరని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈడీ తరఫున ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టుకు చెప్పారు. లిక్కర్ కేసులో డబ్బుకు సంబంధించి న వ్యవహారాన్ని గుర్తించామని హవాలా ద్వారా వందకోట్ల రూపాయలు ఆప్ పార్టీకి అందాయని చెప్పారు. వాటిని గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్ని నిర్ణయాలు ఆయనే తీసుకుంటారని, ఆప్ మీడియా ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ లిక్కర్ కేసులో కీలకపాత్ర వహించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలుకు తరలించారు. ఘటనపై ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఆయనను జైల్లో పెట్టారని ఆరోపించారు. ఈ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే బీజేపీ, ఈడీల లక్ష్యమనే విషయం అర్థమైందన్ని ÷ర్ అయ్యారు.

## నాలుగు నెలలవుతున్నా రుణమాఫీ ఊసేది

- **రైతులకు తక్షణమే రూ.2లక్షల రణమాఫీ**
- **ఆర్థిక భారంతో రైతుల్లో తీవ్ర ఆందోళన**
- **సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్**

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

రైతులకు తక్షణమే రూ. 2లక్షల రణమాఫీ చేయాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆర్థిక భారంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుకున్నారని తెలిపారు. అందువల్ల రూ. 2 లక్షల రుణమాఫీ ఎప్పట్లోగా చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని, నాలుగు నెలలవుతున్నా ఒక్క రైతుకు కూడా మాఫీ కాలేదని విమర్శించారు. రైతులకు బ్యాంకులు నోటీసుల మీద నోటీలు ఇస్తూ కిస్తీ చెల్లింలచాలంటున్నా యని, తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి చేస్తున్నాయని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ లేఖ రాశారు. 'తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 నాడే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఒకేసారి చేస్తామని మీరు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు కూడా మళ్లీ బ్యాంకులకు వెళ్లి 2 లక్షల రూపాయల రుణాలు తీసుకోవాలని మీరే స్వయంగా పిలుపునిచ్చారు. మీ మాటను నమ్మి రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్నారు. డిసెంబర్ 9 నాడు మీరు ప్రకటించినట్టుగా రుణమాఫీ జరగలేదు. మీరు అధికారంలోకి వచ్చి దాదాపు 4 నెలలు కావొస్తున్నది. అయినప్పటికీ ఒక్క రైతుకు కూడా ఒక్క రూపాయి రుణ మాఫీ కాలేదు. బ్యాంకులు మాత్రం రైతులకు నోటీసుల మీద నోటీసులు ఇస్తున్నాయి. ప్రభుత్వ హామీతో తమకు సంబంధం లేదని, తీసుకున్న అప్పుకు వడ్డీతో సహా కిస్తీలు చెల్లించి తీరాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నాయి. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి మెదక్ జిల్లాలో వందలాది మంది రైతులకు బ్యాంకు నోటీసులు అందాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తీసుకున్న అప్పుకు వడ్డీ మీద వడ్డీ పెరిగి రైతులపై పెను ఆర్థిక భారం పడుతున్నది. బ్యాంకులు రైతులను డిఫాల్టర్ల జాబితాలోకి ఎక్కిస్తున్నాయి. సిబిల్ రేటింగ్ కూడా దారుణంగా పడిపోతున్నది. రైతుల పిల్లలు చదువు కోసం విద్యారుణాలు తో పాటు ఇతర రుణాలు పొందలేక పోతున్నారు. ఈ సమస్యలతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కేసీఆర్ నాయకత్వంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రెండు సార్లు రూ.లక్ష చొప్పున 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసింది. ఏ ఒక్క బ్యాంకు కూడా రుణాలు చెల్లించాలని ఎప్పుడూ రైతులపై ఒత్తిడి తీసుకురాలేదు. లక్ష రూపాయల వరకు రైతులకు సంబంధించిన రుణాలను మేమే కడతామని బ్యాంకర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం ముందస్తు హామీ ఇచ్చింది. దాని ప్రకారమే ప్రభుత్వ ఖజానా నుంచి బ్యాంకులకు చెల్లింపులు చేసింది. ఫలితంగా లక్షలాది మంది రైతులు ఎలాంటి ఇబ్బందీ లేకుండా రుణమాఫీ పొందగలిగారు. కానీ రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి విధానమూ ప్రకటించక పోవడం, ఈ బ్జడెట్ లో రుణమాఫీ ప్రస్తావన లేకపోవడం వల్ల రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. రుణమాఫీపై ప్రభుత్వం నేటివరకు అటు బ్యాంకర్లకు కానీ, ఇటు రైతులకు కానీ ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదు. రుణాలు మేమే చెల్లిస్తామని, రైతులపై ఒత్తిడి తేవొద్దని బ్యాంకర్లను ప్రభుత్వం ఆదేశించలేదు. ఎవరైనా రైతులు వడ్డీ భారం పడకుండా రుణాలు చెల్లిస్తే వారికి ప్రభుత్వం తిరిగి నగదు ఇస్తుందా, లేదా? అనే విషయంపైనా స్పష్టత లేదు. ఈ అనిశ్చితి.. గ్రామాల్లో రైతులకు, బ్యాంకర్ల మధ్య చిచ్చు పెడుతున్నది. స్థానిక బ్యాంకు మేనేజర్లకు వారి ఉన్నతాధికారుల నుంచి లోన్ రికవరీ కోసం నోటీసులు వస్తున్నాయి. దీంతో వారు రైతుల మీద పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయకపోవడం వల్ల వారు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందక, పంటలు ఎండిపోయి, సకాలంలో నీళ్లు అందక, ఈ నాలుగు నెలల కాలంలో 209 మంది అన్నదాతలు చనిపోయారు. రుణమాఫీ విషయంలో బ్యాంకర్ల ఒత్తిళ్లకు, వేధింపులకు తట్టుకోలేక రైతులు ప్రాణం తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. రుణమాఫీ విషయంలో మీరు తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాను. 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీని ఎప్పట్లోగా చేస్తారో స్పష్టమైన తేది ప్రకటించాలని రైతుల పక్షాన కోరుతున్నాను. రైతుల రుణాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని బ్యాంకర్లకు హామీ పత్రం రాసివ్వాలని విన్నవించుకుంటున్నాను. దేశానికి అన్నం పెట్టే రైతుకు భరోసా ఇవ్వడం ప్రభుత్వ కనీస బాధ్యతని తెలిపారు. తెలంగాణ వ్యవసాయిక రాష్ట్రం. వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలు 70 శాతం వరకు ఉన్నాయి. అత్యధిక సంఖ్యలో ఉన్న రైతులను గోస పెట్టడం ఏమాత్రం సమ్మతం కాదు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్న పెద్దల మాట మీకు నేను గుర్తు చేయాల్సిన అవసరంలేదు. రైతుల బాధలు, కష్టాలు, కన్నీళ్లు తొలగించే విధంగా.. మీరిచ్చిన హామీలన్నిటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, పంట మద్దతు ధరపై 500 రూపాయల బోనస్, ఎకరానికి 15 వేల చొప్పున పెట్టుబడి సాయం, పంట పొలాలకు నీళ్లు, 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తున్నాను.' అని లేఖలో పేర్కొన్నారు.

## శ్రీవారి దర్శనం కోసం జయప్రద రాక

**తిరుమల, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీవారి దర్శనం కోసం సిని నటి జయప్రద మంగళవారం రాత్రి తిరుపతికి చేరుకున్నారు. తిరుమల రెండో ఘాట్ రోడ్డులోని వినాయక స్వామి వారి ని దర్శించుకున్నారు. అనంతరం తిరుమలకు వెళ్లారు. ఆమెతో అక్కడి భక్తులు, సెక్యూరిటీ సిబ్బంది ఫొటోలు తీసుకోన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# శ్రీకాకుళం జిల్లా వైసిపి కి గట్టి షాక్

- రాజీనామా చేసిన కేంద్రమాజీమంత్రి కిల్లి కృపారాణి
- కాంగ్రెస్‌లో చేరుతారన్న ప్రచారం



**శ్రీకాకుళం, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో శ్రీకాకుళం జిల్లా వైసిపికి గట్టి షాక్ తగిలింది..ఆపార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీకి రాజీనామా చేశారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసినా తగిన గుర్తింపు లేని కారణంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం శ్రీకాకుళం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు. పార్టీలో తనను అడుగడుగున అవమానాలకు గురిచేశారనీ,టెక్కలి నియోజకవర్గంలో తనని అణచి వేసేందుకు కుట్రలు పన్నారని కృపారాణి ఆరోపించారు. జగన్ ఓదార్పు యాత్ర సమయంలో కాంగ్రెస్ హైకమాండ్ ఆజ్ఞలు సైతం కాదని జగన్ కు అండగా నిలబడ్డాననీ అలాంటి నాకు పార్టీలో సరైన స్థానం గుర్తింపు లేకపోవడం తో పార్టీని విడనాడల్సి వచ్చిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టెక్కలి అసెంబ్లీ నియజకవర్గం నుండి పోటీ చేసి తానేంటో నిరూపిస్తానని సవాల్ విసిరారు. తనకు గౌరవం ఇచ్చే పార్టీలో చేరుతానని స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున లోక్‌సభ ఎన్నిక్లలో పోటీ చేసి టీడీపీ దిగ్గజ నేత ఎర్రన్నాయుడుని ఓడించారు. ఆమెకు నాటి యూపీయే ప్రభుత్వంలో కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పదవి కూడా దక్కింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లా వైసీపీ అధ్యక్షురాలిగా ఆమె పనిచేశారు. ఆమె రాజ్యసభ సీటు ఆశించారు. కానీ దక్కలేదు. తరవాత మంత్రిగా ఉన్న ధర్మాన కృష్ణదాస్ పదవిని తొలగించి.. జిల్లాఅధ్యక్ష పదవిని ఇచ్చారు. ఈ కారణంగా కిల్లి కృపారాణికి ఆ పదవి కూడా దూరమయింది. ఆమె టెక్కలి అసెంబ్లీ సీటు కోరుకున్నారని ప్రచారంలో ఉంది. కానీ ఆమెను శ్రీకాకుళం ఎంపీ సీటు నుంచి పోటీ చేయించాలని భావించారు. మరి ఏమైందో తెలియదు శ్రీకాకుళం ఎంపీ, టెక్కలి ఎమ్మెల్యే టికెట్ ఆమెకు ఇవ్వలేదు. దాంతో ఆమె వైసీపీ కార్యకలాపాలకు పూర్తిగా దూరం అయ్యారు. తీవ్ర అసంతృప్తికి లోను అయిన కిల్లి కృపారాణి టీడీపీ వైపు వెళ్తారన్న ప్రచారం జరిగింది. చివరికి కాంగ్రెస్ లో చేరితే బెటర్ అని ఆమె నిర్ణయించుకున్నారు అని అంటున్నారు. ఇటీవల ఆమె హైదరాబాద్ , ఢిల్లీ వెళ్లారని కాంగ్రెస్ పెద్దలతో చర్చల జరిపినట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ తరపున శ్రీకాకుళం ఎంపీ సీటులో ఆమె పోటీ చేసే అవకాశం ఉంది. ఆమె కుమారుడు అసెంబ్లీకి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. తనకు వైసీపీలో తీవ్ర అవమానం, అన్యాయం జరిగాయని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని రాజీనామా లేఖలో తెలిపేరు కృపారాణి. గతంలో క్యాబినెట్ స్థాయి పదవి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పార్టీ అధ్యక్ష పదవి ఎందుకు ఇచ్చారో, మళ్లీ ఎందుకు తొలగించారో తెలియదని అన్నారు. తనకు పార్టీకంటే గౌరవం ముఖ్యమని, గౌరవం ఎక్కడ దొరుకుతుందో అక్కడికే వెళ్తానని అన్నారు. 2019 ఎన్నికల్లో శ్రీకాకుళం నుండి ఎంపీ సీటు ఆశించిన కృపారాణికి టికెట్ దక్కలేదు. అయితే, ఈ ఎన్నికల్లో అయినా తనకు టికెట్ దక్కుతుందని ఆశించిన కృపారాణి టికెట్ దక్కకపోవడంతో ఈ నిర్ణయానికి వచ్చారు. త్వరలోనే కృపారాణి తన సొంత పార్టీ కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత

- పదిమంది ఐఎఎస్‌లకు బాధ్యతలు అప్పగింత

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో తాగునీటి సరఫరా పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. 33 జిల్లాలకు 10 మంది ఐఏఎస్‌లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో తాగునీటి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించింది. జులై చివరి వరకు ఈ ప్రత్యేక అధికారులు సెలవు పెట్టకూడదని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో గత ఆరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పాటు ప్రస్తుత ఎండల తీవ్రత కారణంగా జలాశయాలు, భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తాగు అవసరాలకు మినహా సాగుకు ఎంతమాత్రం నీటిని ఇవ్వలేని పరిస్థితి (డెడ్ స్టోరేజి)కి చేరాయి. భూగర్భ జలమట్టాలు సైతం గత పదేళ్లలో ఎన్నడూ లేనిస్థాయిలో పడిపోయాయి. ఈ నేపథ్యంలో నీటి వృథాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# ఫోన్ ట్యాపింగ్ కాదు..వాటర్ ట్యాప్‌పై దృష్టి

- తెలంగాణ వ్యాప్తంగా రోడ్డెక్కుతున్న మహిళలు
- మంచినీటి బిందెలతో నిరసనలు
- గొంతెడుతున్నా పట్టించుకోని కాంగ్రెస్
- మిషన్ భగీరథ నిర్వహించడం చేతకావడం లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో గొంతు ఎండి మంచినీళ్లు మహాప్రభో అని అంటున్నారని, చుక్క నీటికోసం అల్లాడుతున్నారని చెప్పారు. మహిళలు బిందెలు పట్టుకుని తిరగాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో నీటికోసం అల్లాడాల్సిన పరిస్థితి తలెత్తలేదని వెల్లడించారు. ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానందతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాగునీళ్లు లేక ప్రజలు, సాగునీళ్లందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇది ప్రకృతి ప్రకోపం వల్ల వచ్చిన కరువు కాదని, అసమర్థ కాంగ్రెస్ వల్ల వచ్చిన కరువని ఆగ్రహం వ్యక్తంచేశారు. నీళ్లు ఉన్నా వినియోగించడం ఈ ప్రభుత్వానికి చేతకవాడం లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ మీద కాకుండా వాటర్ ట్యాప్ మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు. చేరికల కోసం పార్టీ గేట్లు ఎత్తడం కాదు.. రైతుల కోసం ప్రాజెక్టుల గేట్లు ఎత్తండని ముఖ్యమంత్రికి సూచించారు. హైదరాబాద్‌లో నేడు ఎక్కడపడితే అక్కడ వాటర్ ట్యాంకర్లు కనిపిస్తున్నాయన్నారు. నగరంలో ట్యాంకర్ల దందా జోరుగా సాగుతున్నదని విమర్శించారు. మూడు, నాలుగు రెట్లు అధికంగా చెల్లించి వాటర్ ట్యాంక్‌తో నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అందుకే కేసీఆర్ అంటే నీళ్లు, కాంగ్రెస్ అంటే కన్నీళ్లని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని గుర్తుచేశారు. మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని చెప్పారు. అబద్ధాల పునాదులపైనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు.ఈ ప్రభుత్వానికి ధన వనరులను ఢిల్లీకి తరలిస్తున్న శ్రద్ధ జనవనరులను తరలించడంపై లేదన్నారు. ఇవాళ తాగునీళ్ల కోసం అడుక్కోవాల్సి దుస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. హైదరాబాద్‌లో మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు వచ్చాయన్నారు. కాళేశ్వరంపై నోటికొచ్చినట్లు విషప్రచారం చేశారని, కేసీఆర్ జనగామ, సూర్యాపేట వెళ్లగానే అదే కాళేశ్వరం నుంచి జలాలను విడుదల చేశారని చెప్పారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి, మేడిగడ్డ మరమ్మతులు చేస్తే రైతులకు ఈ దుస్థితి ఉండేదా అని ప్రశ్నించారు. హరీశ్ రావు మల్లన్న సాగర్ నీటి కోసం అల్టిమేటం ఇస్తే వెంటనే విడుదల చేశారన్నారు. కాళేశ్వరం నీటిని కొండపోచమ్మ వరకు తీసుకురావచ్చని చెప్పారు. పుష్కలంగా నీళ్లుంటే ట్యాంకర్లు ఎందుకు కొనక్కోవాల్సి వచ్చిందన్నారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కాంగ్రెస్ సాగునీళ్లవ్వడం లేదని ఆరోపించారు. నీళ్ల ట్యాంకర్లను ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయ కుట్రతో ప్రజల కనీస అవసరమైన తాగునీళ్లు ఇవ్వకుండా చేశారని విమర్శించారు. బెంగళూరులో నీటి వృథాకు జరిమానా విధించాలని అక్కడి ప్రభుత్వం అంటున్నదని, ఇక్కడ వంద రోజులుగా నీళ్లను ఎత్తిపోయకుండా ఉన్న ఈ ప్రభుత్వంపై ఏం జరిమానా విధించాలని ప్రశ్నించారు. తాము అధికారం నుంచి దిగిపోయేనాటికి ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లున్నాయని చెప్పారు. ప్రజల నుంచి ముక్కు పిండేలా బిల్లులు వసూలు చేయరాదని, ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 218 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి వివరాలు ఈ రోజే ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు. ఎలాంటి ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంతో తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అప్రతిష్టపాలు చేసేవారిపై లీగల్‌గా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2011 నుంచి జరిగిన ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు అన్ని బయటపెట్టాలన్నారు. అప్పుడు తెలంగాణ ఉద్యమంలో ఫోన్ ట్యాపింగ్ చేసింది ఇప్పుడున్న అధికారులేనని చెప్పారు. 2011లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆంధ్ర సీఎం, తెలంగాణ ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారని ఇప్పుడున్న కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా చెప్పారని తెలిపారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి ఫోన్ ట్యాపింగ్ మీద ఆధారాలు తీస్తే ఎవరి బొక్కలు ఏంటో తెలుస్తాయన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలో చేరి మళ్లీ పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. పార్టీ మారిన కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై కచ్చితంగా కోర్టుకు వెళ్లామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్, ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక ఖాయమన్నారు. మందకృష్ణ మాదిగ కూడా ఇదే విషయం మాట్లాడారని చెప్పారు. ప్రతి భారతీయుడు పెరిగిన ముడి చమురు ధరల గురించి ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. క్రూడాయిల్ ధరలు 2014 నుంచి తగ్గాయని.. కానీ మన దేశంలో ఇదే దశాబ్దంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.35, రూ.40 చొప్పున పెరిగాయనిన్నారు. దీనికి ఎవరిని నిందించాలి? నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.




# పెన్షన్‌దారులకు నరకం చూపిస్తున్న వైకాపా

- ఎన్నికల కమిషన్ ఆదేవాలు బేఖాతర్
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య




**అమరావతి, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రభుత్వం పాటించకుండా పెన్షన్ దారులను సచివాలయంకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని చెప్పడం దుర్మార్గమైన రాజకీయ కుట్ర అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. ఎన్నికల కమిషన్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బుధవారం లేఖ రాశారు. పేదలపై ప్రభుత్వం కక్ష అని.. దీనికి అధికారులు వత్తాసు పలకడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికీ నగదు సచివాలయంలోకి అందలేదన్నారు. వైసీపీ కార్యకర్తలు మంచంపై వృద్ధులను మోసుకువస్తూ.. ఈసీ ఆదేశాలను ధిక్కరిస్తుంటే అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే నగదు విడుదల చేసి ఇళ్ళ వద్ద పెన్షన్ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తోందన్నారు. లబ్ధిదారులకు జరిగే కష్ట నష్టాలకు ప్రభుత్వానిదే భాధ్యత అని వర్ల రామయ్య అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో రాష్ట్రంలో రామ రాజ్యం వస్తుందని.. జగన్ పాలన రావణ రాజ్యానికి ప్రతీక అని వర్ల రామయ్య ఆక్షేపించారు. సీఎం జగన్ పాలన అప్రజాస్వామికం అని.. రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. 'చంద్రబాబు నాయుడితోనే రామరాజ్యం సాధ్యమని ప్రజలు నమ్మి గెలిపించాలనుకుంటున్నారు. అందుకే జగన్ రెడ్డి అడ్డదారులు తొక్కైనా అధికారంలోకి రావాలని కుట్రలు చేస్తున్నాడు. వైసీపీ నేతలు ఓటర్లకు పంచే గిఫ్టులను ప్రలోభ పెట్టేందుకు శ్రీకాళహస్తి, రేణిగుంట విమానాశ్రయానికి దగ్గరలోని రెండు గోడౌన్‌లలో పెద్దఎత్తున నిల్వ చేశారు. అందులో రిస్ట్ వాచ్‌లు, కుక్కర్లు, గొడుగులు, చీరలు, హ్యాండ్ ఫ్యాన్లు లాంటి కోట్ల రూపాయల విలువైన బహుమతులు ఉన్నాయి. గోదాంలలో పెద్ద మొత్తంలో డబ్బులు దాచిపెట్టారు. ఈ వ్యవహారంపై టీడీపీ నాయకులు సీఈసీకి, ఎస్ఈసీకి, ఆర్‌ఓకు, సీవిజిల్‌లో సైతం పిర్యాదు చేశారు. అయినా సీవిజిల్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈసీ ఆశించిన స్థాయిలో పని చేయట్లేదు. ఎన్నికల అధికారులు ఆ గోడౌన్‌లను ఎందుకు సీజ్ చేయలేదన్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ ఏం చేస్తున్నారు? కొంతకాలంగా వందలాది మంది టీడీపీ కార్యకర్తలు ఆ గోడౌన్‌లను కాపాలా కాస్తున్నారు. పోలీసులు చేయాల్సిన పనిని మా కార్యకర్తలు చేస్తుంటే తిరిగి మమ్మల్నే బెదిరిస్తున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మా నేతలకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ఎన్నికల అధికారులు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తున్న వైసీపీ నేతలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇన్ని ఫిర్యాదులు చేసినా కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి స్పందించకపోవడం బాధాకరం' అని వర్ల రామయ్య అన్నారు.

# ఎన్నికల్లో పోటీకి దూరంగా సుమలత

- బిజెపిలో చేరబోతున్నట్లు ప్రకటన

**బెంగళూరు, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నటి, ఎంపీ సుమలత పోటీకి దూరంగ ఆఉండాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రకటించారు. దీంతో పాటుగా బీజేపీలో చేరుతున్నట్లుగా కూడా స్పష్టం చేశారు. మండ్యలో మద్దతుదారుల సమావేశంలో సుమలత మాట్లాడుతూ .. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని, ఎన్నికల బరిలో నుంచి తప్పుకున్నట్లు చెప్పారు. దీని ద్వారా జేడీఎస్ అభ్యర్థి, మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామికి ఆమె మద్దతు పలికారు. మాండ్య ప్రజలు తనకు అమ్మ స్థానం ఇచ్చారని, ఈ తల్లిని బిడ్డలకు ఎప్పటికీ దూరం చేయలేరని భావోద్వేగంతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా మాండ్య లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసిన సుమలత భారీ మెజార్టీతో ఎంపీగా గెలిచారు. ఏప్రిల్ 6న బీజేపీలో చేరుతున్నట్లు సుమలత ప్రకటించారు. మండ్య లోక్‌సభ స్థానం నుంచి స్వతంత్ర ఎంపీగా గెలిచిన సుమలత బీజేపీకి మద్దతిస్తూ వస్తున్నారు. ఆమె మరోసారి ఇక్కడి నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే ఈ ఎన్నికల్లో జేడీఎస్‌తో పొత్తు పెట్టుకున్న బీజేపీ ఈ సీటును జేడీఎస్‌కు కేటాయించింది. పార్లమెంట్ ఎన్నికల తరువాత సుమలతకు బీజేపీ మంచి పదవి, హోదా కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ప్రణీత్ రావు బెయిల్ విచారణ 8కి వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ టాపింగ్ కేసులో ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరిపింది. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అయితే కౌంటర్ పై ఏప్రిల్ 8 వాదనలు వింటామని తదుపరి విచారణను వాయిదా వేసింది. మరో వైపు ఇదే కేసులో రిటైర్డ్ ఏఎస్పీ వేణుగోపాల్‌రావును పోలీసులు విచారిస్తున్నారు. బంజారాహిల్స్ స్టేషన్ లో డీసీపీ విజయ్ కుమార్ ,జూబ్లీహిల్స్ ఏసీపీ ఆధ్వర్యంలో విచారణ జరుపు తున్నారు. వేణుగోపాల్ రావును విచారించిన తర్వాత ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అలాగే భుజంగరావు, తిరుపతన్నలు ఏప్రిల్ 6 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వీళ్లిద్దరు చంచల్ గూడ జైలులో ఉన్నారు. వేణుగోపాల్ రావు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పనిచేసి పదవీ విరమణ పొందారు. అనంతరం వేణుగోపాల్ రావును ఎస్ఐబీలో అడిషనల్ ఎస్పీ(ఓఎస్డీ)గా అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు నియమించారు. ప్రణీత్‌రావు, రాధాకిషన్ రావుతో కలిసి వేణుగోపాల్‌రావు కూడా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టారు.

# వయనాడ్‌లో రాహుల్ నామినేషన్






- తిరువనంతపురంలో నామినేషన్ వేసిన శశిథరూర్
- ప్రజాస్వామ్య పరిరిణలో కలసి రావాలని రాహుల్ పిలుపు
- వయనాడ్ సమస్యలపై పోరాడుతూనే ఉంటానని హామీ

**తిరువనంతపురం, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి బుధవారంనాడు నామినేషన్ వేశారు. అలాగే తిరువనంతపురం నుంచి కాంగ్రెస్ ప్రస్తుత ఎంపి శశిథరూర్ కూడా నామినేషన్ వేశారు. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా ఉన్న రాహుల్ తిరిగి ఇదే నియోజవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగారు. నామినేషన్ సందర్భంగా ఆయన సోదరి, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా హాజరయ్యారు. వయనాడ్ నుంచి సీపీఐ అభ్యర్థిగా అన్నే రాజా, బీజేపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేంద్రన్ పోటీ చేస్తున్నారు. అంతకుముందు వయనడా÷-÷-లో రాహుల్ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వచ్చి నామినేషన్ వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ జరిగేంత వరకూ తాను, 'ఇండియా' కూటమి సభ్యులంతా అవిశ్రాంత పోరాటం సాగిస్తామని రాహుల్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు. భరతమాత వాణిని అణిచివేసే విద్వేష, అవినీతి, అన్యాయ శక్తులపై జరుపుతున్న పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. నామినేషన్ వేయడానికి ముందు వయనాడ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం జరిపే పోరాటం ఈ ఎన్నికలని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, రాజ్యాంగంపై దాడి జరుపుతున్న శక్తులెవరో ప్రజలందరికీ తెలుసునని బీజేపీపై విమర్శలు గుప్పించారు. హ్యూమన్-యానిమల్ కాన్‌ఫ్లిక్ట్‌తో సహా వయనాడ్ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలలా అందుబాటులో ఉంటానని, వయనాడ్ సమస్యలను ఇప్పటికే దేశం, ప్రపంచం దృష్టికి తెచ్చానని అన్నారు. మెడికల్ కాలేజీకి సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని, సీఎంకు లేఖలు సైతం రాశానని చెప్పారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆ సమస్య అక్కడ్నించి ముందుకు కదలలేదన్నారు. అటు ఢిల్లీ, ఇటు కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడితే అన్ని సమస్యలు తేలిగ్గా పరిష్కారమవుతాయని సూచించారు.

# ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో 13మంది నక్సల్స్ మృతి

**బిజాపూర్, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఛత్తీస్‌గఢ్ లోని బిజాపూర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ ఘటనలో మృతుల సంఖ్య 13కు చేరింది. భద్రతాదళాలకు, నక్సల్స్ మధ్య హోరాహోరీగా జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమయ్యారు. పలువురు నక్సల్స్ గాయపడ్డారు. మంగళవారంనాడు మొదలైన ఈ ఎన్‌కౌంటర్ బుధవారంతో ముగిసిందని భద్రతా బలగాలు ఒక అధికారిక ప్రకటనలో తెలిపాయి. పలువురు నక్సల్స్ గాయపడినందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాయి. బిజాపూర్ ఎన్‌కౌంటర్ వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ తెలియజేస్తూ, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లలో ఇతి పెద్ద విజయమని అన్నారు.గంగలూరులో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో వెయ్యి మందికి పైగా భద్రతా బలగాలు పాల్గొన్నట్టు చెప్పారు. ఏప్రిల్ 1, 2వ తేదీల్లో కొనసాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 13 మంది నక్సల్స్ హతమయ్యారని, వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెద్ద సంఖ్యలో నక్సల్స్ గాయపడినట్టు సమాచారం ఉందన్నారు. ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్న ప్రాంతం నక్సల్స్‌కు సురక్షిత ప్రాంతంగా ఉందని, గత మూడు నెలల్లో కొత్తగా 16 భద్రతా శిబిరాలు ఏర్పాటు చేశామని పోలీసులు తెలిపారు. బలగాలు సుమారు 20 కిలోమీటర్ల మేర అడవులు, పర్వతాల మీదుగా బలగాలు ప్రయాణించి, నైట్ విజన్ బైనాక్యులర్లు, అధునాతన ఆయుధాలతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు. వెస్ట్ బస్తర్ డివిజన్ గంగలూర్ ఏరియా కమిటీకి చెందిన కంపెనీ-2 ఇచ్చిన సమాచారంతో గాలింపు చర్యలు చేపట్టామని, నక్సలైట్ ఆర్గనైజేషన్‌లో నెంబర్ 2గా అత్యంత శక్తివంతమైన గ్రూప్‌ను బిజాపూర్ జిల్లాలో కనుగొన్నామని ఐజీ చెప్పారు. రెండు రాత్రుల పాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో మంగళవారం వరకూ 10 మంది నక్సల్స్ మృతదేహాలను, బుధవారం ఉదయం మరో 3 మృతదేహాలను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృతులలో మహిళలు సైతం ఉన్నట్టు చెప్పారు.

# తైవాన్‌లో భారీ భూకంపం

- రిక్టర్ స్కేలుపై 7.4గాఈ నమోదు
- నేలకొరిగిన పలు భవనాలు

**తైపీ, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

తైవాన్ సహా జపాన్ దక్షిణ ప్రాంతంలోని దీవులను భారీ భూకంపం అతలాకుతలం చేసింది. తైవాన్ కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఈ విపత్తు సంభవించింది. ఆ దేశ 'భూకంప పర్యవేక్షణ సంస్థ' ప్రకంపనల తీవ్రతను రిక్టర్ స్కేల్‌పై 7.2గా గుర్తించగా.. 'అమెరికా జియోలాజికల్ సర్వే దీన్ని 7.4గా పేర్కొంది. తైవాన్‌లోని హువాలియెన్ పట్టణానికి నైరుతి దిశలో 18 కిలోమీటర్ల దూరం, 35 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తర్వాత 6.5 తీవ్రతతో మరో భూకంపం కూడా సంభవించినట్లు యూఎస్‌జీఎస్ వెల్లడించింది. భూకంపం వల్ల వచ్చిన సునామీ అలలు తైవాన్ తూర్పు తీరంలోని హువాలియెన్ పట్టణాన్ని తాకాయి. పెద్ద ఎత్తున భవనాలు ధ్వంసమయ్యాయి. ఒక ఐదంతస్తుల భవనం 45 డిగ్రీల కోణంలో ఒరిగిపోవడం చిత్రాల్లో కనిపిస్తోంది. రాజధాని తైపీలో అనేక భవనాల్లో పగుళ్లు వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జపాన్‌లోని కొన్ని దీవుల్లోనూ పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఒకినావా ద్వీప సమూహంలో మూడు మీటర్ల వరకు సునామీ అలలు ఎగిసిపడే ప్రమాదం ఉందని జపాన్ హెచ్చరించింది. భూకంపం సంభవించిన 15 నిమిషాలకు భారీ అల యొనగుని ద్వీపాన్ని తాకినట్లు తెలిపింది. మియాకో, యేయామా ద్వీపాలకు కూడా సునామీ ముప్పు పొంచి ఉందని వెల్లడించింది. 1999 తర్వాత తైవాన్‌ను ప్రభావితం చేసిన అతిపెద్ద భూకంపం ఇదేనని నిపుణులు చెబుతున్నారు.

## పెన్షనర్లకు అండగా నిలవండి

**అమరావతి, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

పింఛన్లు తీసుకోవాల్సిన వృద్ధులు, దివ్యాంగులకు తోడుగా ఉండాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మీ వాహనాలపై జాగ్రత్తగా కార్యాలయానికి తీసుకెళ్లి పింఛను ఇప్పించి.. తిరిగి ఇంటి వద్ద దించండి. సామాజిక బాధ్యతగా తీసుకొని సాయం చేయాలి. జనసేన శ్రేణులతో పాటు కూటమిలో భాగమైన తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరుతున్నా. ఏపీ సీఎస్ గారూ.. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ల వద్దే పింఛను అందించడానికి ఉన్న ఇబ్బంది ఏంటి. నా సినిమా రిలీజ్ అయితే థియేటర్స్ దగ్గర రెవెన్యూ ఉద్యోగులకు డ్యూటీలు వేస్తారు.. తహసీల్దార్ ఫోన్ నంబరు ఇస్తారు. కానీ, పింఛన్లు ఇవ్వడానికి ఉద్యోగులు లేరా? కరోనా కాలంలో మద్యం దుకాణాల వద్ద ఉద్యోగులకు డ్యూటీలు వేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ యంత్రాంగం ద్వారా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దే ఇవ్వొచ్చు. వైకాపా నాయకులు చేసే మెలో డ్రామాలకీ, బ్లేమ్ గేమ్స్‌కి ప్రభుత్వ నిర్ణయాలు బలం చేకూరుస్తున్నాయి' అని ట్వీట్ చేశారు. గతంలో సినిమా థియేటర్స్ వద్ద రెవెన్యూ అధికారులకు విధులు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపీని పవన్ పోస్టు చేశారు.

# మోసకారి చంద్రబాబుకు.. ప్రజలకు మధ్య యుద్ధం

- బాబు పేరు చెబితే ఒక్క మంచిపనైనా గుర్తుకు వస్తుందా
- నేను ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నా
- పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేసిన జగన్
- కుప్పం అభ్యర్థిని గెలిపిస్తే కేబినేట్‌లో చోటిస్తానని హామీ
- చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో మేమంతా సిద్ధం సభలో జగన్




**చిత్తూరు, ఏప్రిల్3(పీపుల్స్ మోటివేషన్) :**

ఈ ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ యుద్ధంలో తాను ప్రజలపక్షాన ఉన్నానన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 7వ రోజు బుధవారం సాయంత్రం చిత్తూరు జిల్లా పూతలపట్టు బైపాస్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, పూతలపట్టులో జన మహా సముద్రం కనిపిస్తోందన్నారు. అలాగే వేదికపై నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేశారు. వారినంతా గెలిపించాలన్నారు. కుప్పంలో మీ బిసి అభ్యర్థిని గెలిపిస్తే నా పక్కన కేబినేట్లోఓ కూర్చో బెట్టుకుంటానని అన్నారు. రోజా తదితరులను కూడా ప్రజలకు పరిచయం చేసి గెలిపించాలన్నారు. మంచి వైపున నిలబడి యుద్ధం చేయడానికి మీరంతా సిద్ధమా? అంటూ ప్రశ్నించారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రతి ఇంటికి మంచి చేశాం. ఒక వైపు విశ్వసనీయత, మరో వైపు మోసం.. నిజం ఒక వైపు, అబద్ధం మరో వైపు ఉన్నాయి. అబద్ధం, మోసం, అన్యాయం, తిరగోమనం, చీకటిని రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చిన చంద్రబాబు మనముందే ఉన్నారు. ఒక్కడి పోరాటానికి ఇంతమంది వస్తున్నారు. ఇన్ని జెండాలు, ఇన్ని పార్టీల ఏకమవుతున్నాయి. కుట్రలు, కుంతంత్రాలు చేస్తున్నాయి.. ప్రత్యేకహోదా ఇవ్వని పార్టీ, హోదాలను అడ్డుకున్న మరో పార్టీ అంతా చంద్రబాబు పక్షమే. జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రం ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి' అని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదల వ్యతిరేకులు, పెత్తందార్లకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా అని పిలుపునిచ్చారు. 175కి 175 అసెంబ్లీ సీట్లు గెలవడమే మన టార్గెట్. 25కి 25కి ఎంపీ సీట్లు గెలవడమే మన టార్గె÷ట్ డబుల్‌సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధం. ఎవరి వల్ల మీకు మంచి జరిగిందో ఆలోచించి నిర్ణయం తీసుకోండి' అని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. పేదల వ్యతిరేకులు, పెత్తందార్లకు ఓడించేందుకు మీరంతా సిద్ధమా?.అంటూ.. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా? చంద్రబాబు ఒక్క రూపాయి అయినా మీ ఖాతాల్లో వేశారా?. వార్డు, సచివాలయాలు చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. రైతు భరోసా కేంద్రాలు చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. ప్రభుత్వ బడులను చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. విలేజ్ క్లినిక్‌లను చూస్తే గుర్తొచ్చేది.. మీ జగన్. వాలంటీర్ వ్యవస్థను తెచ్చింది ఎవరంటే.. మీ జగన్. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చింది ఎవరంటే మీ జగన్.. ఒక్క ఓటుపై ఐదేళ్ల భవిష్యత్ ఆధారపడి ఉంది. మే 13న జరగబోయే ఎన్నికల్లో మనందరి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి' సీఎం జగన్ కోరారు. పేదలు, అక్క చెల్లెమ్మలు, అవ్వాతాతలను రక్షించేందుకు సిద్ధమా?. రూ.3వేల పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. రైతు భరోసాకు రైతన్నలకు అండగా నిలబడ్డాం. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో జమ చేశాం. 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమం అందించాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. 2014లో రైతు రుణమాఫీ చేస్తా అన్నాడు.. చేశాడా?. డ్వాక్రా రుణమాఫీ అన్నాడు.. ఒక్క రూపాయి అయినా చేశాడా?. ఆడబిడ్డ పుడితే 25 వేలు డిపాజిట్ చేస్తా అన్నాడు.. చేశాడా?. ఇంటింటికి ఉద్యోగం, నిరుద్యోగభతి ఇస్తా అన్నాడు.. ఇచ్చాడా?. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు పేరు చెబితే ఒక్క స్కీమ్ కూడా గుర్తురాదు' అని సీఎం జగన్ మండిపడ్డారు. ఒకటో తేదీన సూర్యుడు ఉదయించముందే వాలంటీర్లు వచ్చి పెన్షన్లు అందించేవారు. అవ్వాతాతలు పడుతున్న అగచాట్లు చూస్తుంటే చంద్రబాబు మనిషా, శాడిస్టా అనిపిస్తుంది. ఇలాంటికి వ్యక్తికి ఓటు వేయడం ధర్మమేనా?. పథకం ప్రకారం ఈసీకి తన మనిషి నిమ్మగడ్డతో లేఖ రాయించి వాలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్నారు. జగన్ వస్తేనే మళ్లీ వాలంటీర్లు వస్తారు.. ప్రతి పథకం మీ ఇంటికే వస్తుంది. చంద్రబాబు అనే చంద్రముఖిని పె÷-టటెలో బిగించి మన రక్తం తాగకుండా జాగ్రత్తపడాల్సిన సమయం వచ్చిందని సీఎం జగన్ చెప్పారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆమె మాటలు నాకు వెయ్యేనుగుల బలం



● సావిత్రిపై పుస్తకావిష్కరణలో చిరంజీవి

భవిష్యత్తులో మంచి నటుడివి అవుతావు' అని మెచ్చుకున్న నటి సావిత్రి మాట నాకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని అగ్రనటుడు చిరంజీవి అన్నారు. మహానటి సావిత్రి సినీ ప్రస్థానంపై సంజయ్ కిషోర్ రచించిన పుస్తకం 'సావిత్రి క్లాసిక్స్' అగ్ర కథానాయకుడు చిరంజీవి మంగళవారం సాయంత్రం దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. సావిత్రమ్మ గురించి నాకు తెలిసింది చాలా తక్కువ. ఆమెతో మంచి అనుబంధం ఉన్నందుకు గర్వపడుతున్నాను. 'పునాదిరాళ్లు'లో నాకు అవకాశం కాకతాళీయంగా వచ్చింది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో కోర్సు పూర్తి కాకుండానే నటించా. ఆ సినిమా కోసం రాజమండ్రి వెళ్తున్నప్పుడు.. నువ్వు సావిత్రమ్మ సినిమాలో నటిస్తున్నావని చెప్పడంతో సంతోషపడ్డాను. చిత్రీకరణకు ముందు ఆమెను చూశాను. ఓసారి నేను డ్యాన్స్ చేస్తూ కిందపడ్డా. అయినా సరే ఆపలేదు. అది చూసిన ఆమె.. కొన్నేళ్ల తర్వాత 'ప్రేమ తరంగాలు' కోసం పనిచేశాం. ఆమె నాకు తల్లిగా నటించారు. ఆ తర్వాత ఆమెతో నటించే అవకాశం రాలేదు. కళ్లతోనే హావభావాలు పలికించే గొప్ప నటి. ప్రపంచంలో ఆమెలా మరెవ్వరూ చేయలేరు. మా నాన్న అభిమాన నటి. అనుక్షణం ఆమెను ఆరాధిస్తుంటా'అని చిరంజీవి అన్నారు. అనంతరం సావిత్రి కుమార్తె చాముండేశ్వరి మాట్లాడుతూ.. 'చిరంజీవి నాకు అన్నలాంటి వ్యక్తి. అమ్మకు ఒక పెద్ద కొడుకు ఉంటే ఏం చేస్తారో ఈరోజు ఆయన అదే చేశారు. పుస్తకావిష్కరణ నిమిత్తం కొన్ని రోజుల క్రితం ఇంటికి వెళ్లి ఆయన్ని కలిశా. ఆయన ఇంట్లోనే పుస్తకం విడుదల చేద్దామని చెప్పా. కానీ, ఆయన మాత్రం ఫంక్షన్ చేయాలని ఎ÷-లాన్ చేశారు. ఇంతమంది సమక్షంలో దీనిని విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది' అని చెప్పారు. ఇదే కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ పాల్గొన్నారు. సురేఖ అడిగిన పలు ప్రశ్నలకు చాముండేశ్వరి సమాధానమిచ్చారు. అమ్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే పలు చిత్రాలు, పుస్తకాలు వచ్చాయి. 'మహానటి' గొప్ప విజయాన్ని అందుకుంది. నేటితరం యువత కూడా అమ్మ గురించి గొప్పగా చెబుతున్నారంటే ఆ సినిమా వల్లే సాధ్యమైంది. అమ్మ బాల్యం, సినిమా కెరీర్, సేవలు, మరణం ఇలా అన్నీ చూపించారు. ఆమె ఫిల్మోగ్రఫీపై ఒక పుస్తకం ఉండాలని భావించా. అలా వచ్చిందే ఈ పుస్తకం. ఇందులో కేవలం ఆమె యాక్టింగ్‌కు సంబంధించిన విషయాలు మాత్రమే ఉంటాయని అన్నారు.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..ట్రైలర్ విడుదల



తెలుగు హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది . 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కోన వెంకట్ కథ, స్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు.. ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ గమనిస్తే.. మొదటి పార్ట్‌లో లాగానే ఈ సినిమాలో కూడా శ్రీనివాస్ రెడ్డి దర్శకుడిగా నటిస్తుండగా.. హార్రర్ సినిమా తీద్దామని అంజలి, తన టీమ్‌తో కలిసి ఒక పాడుబడిన భవంతిలోకి వెళతారు. అయితే ఆ భవంతీలో షూటింగ్ జరుగుతుండగా.. వారికి దెయ్యాలు ఉన్నట్లు అనుకొని సంఘటనలు ఎదురవుతుంటాయి. అయితే ఆ ఇంట్లో ఉన్న మూడు దెయ్యాలు ఎక్కడివి.. వారికి ఏం జరిగింది. ఈ క్రమంలోనే అంజలి అండ్ టీమ్ ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. కామెడీ అండ్ హార్రర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# తొలుత సమంతను వద్దనుకున్నా




**రంగస్థలంపై దర్శకుడు సుకుమార్**

రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రంగస్థలం' టాలీవుడ్ రికార్డులను ఈ సినిమా తిరగరాసింది. చిట్టిబాబుగా రామ్ చరణ్, రామలక్ష్మిగా సమంత ఇద్దరూ వారి పాత్రల్లో ఒదిగిపోయి ప్రేక్షకులకు వినోదాన్ని పంచారు. అయితే, ఈ చిత్రంలో మొదట సమంతను వద్దనుకున్నారట సుకుమార్. ఎందుకు వద్దనుకున్నారో అప్పట్లో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అలాగే ఆ చిత్రానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. రంగస్థలం'లో చరణ్ అద్భుతంగా నటించాడు. ఆ పాత్రలో అతడిని తప్ప మరొకరిని ఊహించుకోలేం. ఈ విషయం తనతోనూ చాలాసార్లు చెప్పాను. మొదట ఈ చిత్రంలో సమంతను తీసుకోవాలనుకోలేదు. కొత్త అమ్మాయి అయితే బాగుంటుందనుకున్నా. సినిమాలో హీరో, హీరోయిన్ ఇద్దరూ పెద్ద స్టార్స్ అయితే నేను సెట్‌లో మేనేజ్ చేయలేనేమో అనిపించింది. అందుకే రామ్ చరణ్ ఒక్కరు చాలు హీరోయిన్‌గా కొత్త అమ్మాయిని తీసుకుందాం అనుకున్నా. కానీ, సినిమా స్క్రిప్ట్ ప్రకారం మంచి ఆర్టిస్టు, తెలుగు వచ్చిన హీరోయిన్ కావాలి. సమంత అయితే పల్లెటూరి అమ్మాయి పాత్రకు సరిపోతుందని ఆమెను ఎంపిక చేశాను. షూటింగ్ సమయంలో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయాను. ప్రతీ సన్నివేశంలో ఆమె పలికించిన హావభావాలు అద్భుతం. అంత బాగా చేసింది. 'ఆ ఆడియో విడుదల కార్యక్రమంలోనూ నేను ఒక్కటే చెప్పా.. నేను సినిమాలు తీసినంతకాలం సమంతను తీసుకుంటూనే ఉంటానన్నా. 30 ఏళ్లు వస్తే ఆ వయసుకు తగ్గపాత్ర.. 40 వస్తే ఆ ఏజ్‌కు సరిపోయే పాత్ర.. ఇలా ఆమెకు ఎప్పుడూ అవకాశమివ్వాలని అనుకున్నాను. ఈ చిత్రంలో లిప్‌లాక్ సీన్ కూడా కథకు అవసరం కాబట్టే పెట్టాం. సినిమాను కళాత్మక దృష్టితో చూడాలి. మరోలా చూడడం పద్ధతి కాదు. సందర్భం వచ్చినప్పుడు ఒక అమ్మాయి.. అబ్బాయి చేయిపట్టుకోవడం ఎంత ముఖ్యమో.. ముద్దు పెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. 2018 మార్చి 30న 'రంగస్థలం' విడుదలైంది. ఇందులో నటించిన అందరికీ మైలురాయిగా నిలిచింది.

# అల్లు అయాన్‌కు బర్త్‌డే శుభాకాంక్షల వెల్లువ

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కొడుకు అల్లు అయాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ కొడుకుగా కాకుండా చిన్నతనంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అల్లు అయాన్ పుట్టిన రోజు సందర్భంగా అయాన్‌కు సినీ ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా అల్లు అర్జున్ కూడా తన కొడుకు పుట్టినరోజు సందర్భంగా ఎక్స్ వేదికగా స్పెషల్ బర్త్ డే విషెస్ తెలిపాడు. 'నా చిన్ని బాబు.. నా ప్రాణం అల్లు అయాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు' అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com